No. of Printed Pages : **7**

**7402**

Register Number | | | | | | | |

# Language – Part I – TELUGU

Time Allowed : 3.00 Hours ] [ Maximum Marks : 90

**సూచనలు :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి **నీలం** లేదా **నలుపు** రంగు సిరా మాత్రమే ఉపయోగించండి. చిత్ర పటాలకు పెన్సిల్ ఉపయోగించండి.

**గమనిక :** జవాబులు వివరముగను, సూచించిన విధముగను, స్పష్టముగను, సరళముగను వ్రాయవలెను.

## భాగం - I / PART - I

క్రింది **ప్రశ్నలన్నింటికి** సరియైన సమాధానములిమ్ము. **14x1=14**

Answer **all** the questions.

**1.** దేశమంటే మట్టి కాదని, ప్రజలు అని అన్న అభ్యుదయ కవి :

(అ) తిక్కన (ఆ) త్యాగయ్య (ఇ) వేమన (ఈ) గురజాడ

**2.** తిక్కన తల్లి :

(అ) అక్కమ్మ (ఆ) అన్నమ్మ (ఇ) కౌసల్య (ఈ) పొన్నమ్మ

**3.** కురు, పాండవ విద్యాభ్యాసం పాఠ్యభాగ రచయిత :

(అ) నన్నయ (ఆ) పోతన (ఇ) తిక్కన (ఈ) శ్రీశ్రీ

**4.** కాళోజీ నారాయణరావు జననం :

(అ) 1912 (ఆ) 1917 (ఇ) 1910 (ఈ) 1914

[ Turn over

5. 'వాసన లేని పువ్వు' పద్యమును రచించిన కవి :

(అ) రామస్వామి చౌదరి (ఆ) శ్రీనాథుడు

(ఇ) చాటుమణిమాల (ఈ) జక్కన

6. చంపకమాల యతిస్థానం :

(అ) 14 (ఆ) 11 (ఇ) 13 (ఈ) 10

7. బంధానురూపము సంధి :

(అ) సవర్ణదీర్ఘ సంధి (ఆ) గుణసంధి (ఇ) ఉకారసంధి (ఈ) అకార సంధి

8. పాడిపంటలు – ఏ సమాసము ?

(అ) రూపక (ఆ) ద్విగు (ఇ) షష్ఠీ (ఈ) ద్వంద్వ

9. క్షమ గలిగిన సిరి గలుగును – అలంకారము :

(అ) వృత్త్యానుప్రాసం (ఆ) ఛేకానుప్రాసం (ఇ) యమకం (ఈ) లాటానుప్రాసం

10. మ, స, జ, స, త, త, గ – ఏ వృత్త గణాలు ?

(అ) శార్దూలము (ఆ) చంపకమాల (ఇ) ఉత్పలమాల (ఈ) మత్తేభము

11. దుగ్గిరాల బలరామ కృష్ణయ్య బిరుదము :

(అ) ఆదికవి (ఆ) స్వాతంత్ర్య సమర యోధుడు

(ఇ) సహజ పాండిత్యుడు (ఈ) కవిబ్రహ్మ

12. VICTORY - తెలుగు అనువాదం :

(అ) యుద్ధము (ఆ) విజయం (ఇ) జ్ఞానము (ఈ) అపజయము

13. అయ్యలరాజు రామభద్రుడు ఏ శతాబ్దికి చెందిన కవి ?

(అ) క్రీ.శ. 14 (ఆ) క్రీ.శ. 16 (ఇ) క్రీ.శ. 13 (ఈ) క్రీ.శ. 15

**14.** సరియైన దాన్ని గుర్తించండి.

| | | |
|---|---|---|
| (అ) వివేకం | – | దుగ్గిరాల బలరామకృష్ణయ్య |
| (ఆ) తెలుగు సామెతల్లో హాస్యం | – | తిక్కన సోమయాజి |
| (ఇ) స్వాతంత్ర్యం | – | కాళోజీ నారాయణరావు |
| (ఈ) తెలుగు సీమ | – | ఆచార్య వి. రామచంద్ర చౌదరి |

**భాగం - II / PART - II**

**విభాగం - 1 / SECTION - 1**

క్రిందివానిలో **ఏవేని మూడింటికి** జవాబులు రాయండి. **3x2=6**

Answer **any three** from the following questions.

**15.** ఆచార్య నాగార్జునుని గురించి రాయండి.

**16.** భీష్ముడు ద్రోణునితో ఏమని పలికెను ?

**17.** స్వాతంత్ర్యమంటే ఏమిటి ?

**18.** చాటువు అనగానేమి ?

**విభాగం - 2 / SECTION - 2**

క్రిందివానిలో **ఏవేని రెండింటికి** జవాబులు రాయండి. **2x2=4**

Answer **any two** from the following questions.

**19.** వీరేశలింగం నడిపిన పత్రికలు ఏవి ?

**20.** జింక నక్కతో ఏమని పలికెను ?

**21.** 'గతజల సేతు బంధనం' అన్న జాతీయాన్ని గూర్చి రాయండి.

## విభాగం - 3 / SECTION - 3

క్రిందివానిలో **ఏవేని ఏడింటికి** సరియైన జవాబులు రాయండి. **7x2=14**

Answer **any seven** from the following questions.

**22.** సంధి పేరు తెలపండి.

(అ) భేదనోపాయం (ఆ) ధరణీశుడు

**23.** సమాసం పేరు రాయండి.

(అ) భూతపతి (ఆ) రవిచంద్రులు

**24.** తెలుగులోకి అనువదించండి.

(అ) SWORD (ఆ) PRESIDENT

**25.** వాచకమును రాయండి.

(అ) హనుమంతుడు (ఆ) పర్వతము

**26.** పురుషాలు రాయండి.

(అ) నేను (ఆ) అది

**27.** వచనాలు రాయండి.

(అ) అక్షతలు (ఆ) రాణి

**28.** విభక్తులు రాయండి.

(అ) పంచమీ విభక్తి (ఆ) ప్రథమా విభక్తి

**29.** క్రమపద్ధతిలో రాయండి.

(అ) మధురమైనది వలె లేదు తెలుగు

(ఆ) వనంలో తులసి మొక్కలాగా గంజాయి

**30.** అక్షర దోషాలను సవరించి రాయండి.

(అ) అపద పప మెరుగదు

(ఆ) పెదల్ని గరవించు, పిలలకి బోదించు

## భాగం - III / PART - III

### విభాగం - 1 / SECTION - 1

క్రిందివానిలో **ఏవేని రెండింటికి** జవాబులిమ్ము. **2x4=8**

Answer **any two** from the following questions.

**31.** త్యాగయ్య, గురజాడలను గురించి తెల్పుము.

**32.** చిరకారి తల్లిని గూర్చి ఏమనుకొనెను ?

**33.** దుర్వాస మహర్షి కోపానికి గల కారణమేమి ? దాని పర్యవసానమేమి ?

**34.** కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదుల గూర్చి కవి ఏమన్నాడు ?

### విభాగం - 2 / SECTION - 2

క్రిందివానిలో **ఏవేని రెండింటికి** జవాబులిమ్ము. **2x4=8**

Answer **any two** from the following questions.

**35.** తిరువళ్ళిక్కేణి – పేరు ఎలా ఏర్పడింది ?

**36.** భూసమస్యను ఎలా పరిష్కరించాలని వినోబా భావించారు ?

**37.** శ్రీరాములు విద్యాభ్యాసం, ఉద్యోగం గురించి రాయండి.

**38.** ఆదిభట్ల నారాయణదాసు గురించి రాయండి.

### విభాగం - 3 / SECTION - 3

క్రిందివానిలో **ఏవేని మూడింటికి** సరియైన జవాబులిమ్ము. **3x4=12**

Answer **any three** from the following questions.

**39.** అతిశయోక్తి అలంకారము

**40.** గణవిభజన చేసి, ఛందస్సు లక్షణాలను తెలపండి.

పెటపెటఁబండ్లు గీఁటుచును, భీకరుఁడై కనుఁగ్రేవ నిప్పుకల్

**41.** ఆంధ్రీకరించండి.

(అ) Man proposes, God disposes

(ఆ) Honour the old, teach the young

(ఇ) Hope is Life and life is hope

(ఈ) Distance lands enchantment the view

**42.** గ్రంథాలయాన్ని గురించి మీ మాటలలో రాయండి.

**43.** క్రింది భాగమును చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

దక్షిణ భారతదేశంలోని తమిళనాడు రాష్ట్రానికి చెందిన తంజావూరు శిల్పకళలకు ప్రసిద్ధి. తంజావూరులో బృహదీశ్వరాలయాన్ని మొదటి రాజరాజ చోళుడు నిర్మించాడు. ఇది శిల్పకళలకు ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ దేవాలయాన్ని రాజరాజేశ్వరం, పెరియ వుడయార్ కోయిల్, పెరియ కోయిల్, దక్షిణ మేరు అని కూడా అంటారు. ద్రావిడుల శిల్పకళను ప్రతిబింబింప చేసే బృహదీశ్వరాలయం "ప్రపంచ వారసత్వ సంపద" గా ఐక్యరాజ్య సమితికి చెందిన UNESCO గుర్తించినది. శిల్పకళలకు పేరుపొందిన బృహదీశ్వరాలయం భారతీయ శిల్పకళా చాతుర్యానికి, కట్టడాల నిర్మాణ చాకచక్యానికి అద్భుతమైన మచ్చుతునక.

(అ) తంజావూరు ఏ రాష్ట్రానికి చెందినది ?

(ఆ) బృహదీశ్వరాలయాన్ని కట్టించినదెవరు ?

(ఇ) ఈ దేవాలయానికున్న ఇతర పేర్లు ఏవి ?

(ఈ) బృహదీశ్వరాలయం ఎచ్చట కలదు ? ఏ కళకు ప్రసిద్ధి చెందినది ?

## భాగం - IV / PART - IV

క్రింది ప్రశ్నలకు **రెండు** పుటలకు **మించకుండా** జవాబులిమ్ము. **3x6=18**

Answer the following questions **not** exceeding **two** pages.

**44.** (అ) 'తెలుగు తల్లి' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**లేదా**

(ఆ) 'సముద్ర వర్ణన' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**45.** (అ) "పరులకు హాని చేయగోరు వారు తామే చెడిపోదురు" – అను నీతిని తెలుపు కథను రాయండి.

**లేదా**

(ఆ) పోరుపోలు లీలారెడ్డి ప్రకృతిని గురించి చెప్పిన విషయాలను క్లుప్తంగా రాయండి.

46. (అ) " మానవసేవ " కథను గూర్చి క్లుప్తంగా రాయండి.

**లేదా**

(ఆ) సిరియాలుని త్యాగశీలతను తెల్పుము.

### భాగం - V / PART - V

47. (అ) క్రింది పద్యాన్ని పాదభంగం లేకుండా రాయండి. **4+2=6**

హరిచే నీవు _ _ _ _ _ _ _ _ _ _ జక్రమా!

(ఆ) క్రింది పద్య పాద ఖాళీలను పూరించండి.

అస్త్రవిద్యలు గఱచి నా దైన యిష్ట

____________________________

బాయ మొగమిడి కౌరవుల్ పలుకకుండి;

____________________________

- o O o -